నేతలకు దసరా శుభాకాంక్షల వెల్లువ



డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కను టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ హుస్సేన్, టీటీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణగౌడ్, టీఎన్జీవో ఉపాధ్యక్షుడు సి.నరసింహారెడ్డి సోమవారం కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి, భట్టి విక్రమార్క ఫొటోతో ఉన్న చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, రాజేశ్వరరావు, శ్రీనివాస్‌రావు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- బర్కత్‌పుర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)



● ముషీరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మురళీ మోజెస్ ఆధ్వర్యంలో లింగం గుప్తా తదితరులు రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్‌ను సోమవారం కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.



ముషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను సోమవారం కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ కుమార్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

- ముషీరాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)



రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను కవాడిగూడ బీజేపీ నేతలు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సోమవారం కలిసి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ జి రచనశ్రీ. బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, కె.పరిమళ్‌కుమార్, కవాడిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్ష కార్యదర్శులు ఎంసీ మహేందర్‌బాబు, ఎ.ప్రభాకర్ గంగపుత్ర, బీజేపీ రాష్ట్ర నాయకులు సీహెచ్ శ్రీనివాస్ ముదిరాజ్, లింగంగౌడ్, సలంద్రి దిలీప్‌యాదవ్, శివరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

- కవాడిగూడ, అక్టోబరు 14 ఆంధ్రజ్యోతి)



● ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భక్తియార్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు ఖదీర్, జావిద్‌ఖాన్ సోమవారం బీఆర్ఎస్ యువజన కమిటీ నగర్ నాయకుడు ముఠా జైసింహను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

- ముషీరాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)



అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన అంబర్‌పేట బీఆర్ఎస్ నేతలు లవంగం ఆంజనేయులు తదితరులు

- అంబర్‌పేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)

● ఏడుపాయల నవదుర్గమ్మ దేవాలయంలో..



దసరా పర్వదినం పురస్కరించుకుని అంబర్‌పేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, నాయకులు చందు పటేల్, శ్రీమంత్ గిరి, తొలుపునూరి నరేష్‌గౌడ్ ఏడుపాయల నవదుర్గమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- నల్లకుంట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)

మధుసూదనాచారికి బీఆర్ఎస్ నేతల సన్మానం



రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన మధుసూదనాచారిని సోమవారం బీఆర్ఎస్ యువజన కమిటీ నగర నాయకుడు ముఠా జైసింహ ఆధ్వర్యంలో ముషీరాబాద్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు దీన్‌దయాల్‌రెడ్డి, వల్లాల శ్రీనివాస్ యాదవ్, అరుణ్, రాకేష్‌కుమార్, శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

- ముషీరాబాద్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి)

'ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి'

రాంనగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేయ్యూరు శేషసాయి డిమాండ్ చేశారు. సోమవారం రాంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తరచూ హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని ఆలయాలను టార్గెట్ చేసి ధ్వంసం చేస్తున్న తీరు హిందువులను రెచ్చగొట్టే విధంగా ఉందని అన్నారు. హిందువుల మనోభావాలను గుర్తించి తక్షణమే సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ నాయకురాలు మాధవీలత శాంతియుతంగా నిరసన తెలిపితే అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. వెంటనే మాధవీలతను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

చిక్కడపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. సోమవారం గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో యురాలజీ వెరికోస్ వెయిన్స్ కేఎం వైద్యశాలలో ఉచిత వైద్యపరీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ జానకిలక్ష్మీనారాయణ, గజానంద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో పాల్గొన్న ముఠా గోపాల్



కమలానెహ్రూనగర్‌లో దుర్గామాత ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల అరుణ్ కుమార్, ఎయిర్‌టెల్ రాజు



గంగపుత్ర కాలనీలో భారీ దుర్గామాతను ఊరేగింపుగా తీసుకెళ్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం ఉపాధ్యక్షుడు అశోక్‌కుమార్, బీఆర్ఎస్ నాయకుడు బాబురావు, కాంగ్రెస్ నాయకుడు గోవింద్, బీజేపీ రాష్ట్ర నాయకులు బిజ్జి రవి తదితరులు



గంగపుత్రకాలనీలో దుర్గామాత చున్నీని వేలం పాటలో రూ. 28వేలకు దక్కించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు బిజ్జి రవిని సన్మానించిన నాయకులు

ఘనంగా దుర్గామాత నిమజ్జనం

● ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముషీరాబాద్ డివిజన్‌లో 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహాలను సోమవారం రాత్రి ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. జానపద కళాకారులు, జూనియర్ ఆర్టిస్టులు, ఆర్కేస్ట్రా, పూణే నుంచి ప్రత్యేకంగా తెప్పించిన బ్యాండ్ కళాకారుల ప్రదర్శనలు ఊరేగింపులో ఆకర్షణగా నిలిచాయి. ఊరేగింపును తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది.

- ముషీరాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)



దుర్గామాత విగ్రహం వద్ద ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎ.అరుణ్‌కుమార్ తదితరులు



ముషీరాబాద్‌లో దుర్గామాత మండపంలో వారాసిగూడ సీఐ సైదులు తదితరులు



కమలానెహ్రూనగర్‌లో దుర్గామాత నిమజ్జన ఊరేగింపులో పూణేబ్యాండ్ కళాకారులు

కవాడిగూడలో పడకేసిన పారిశుధ్యం

● పేరుకుపోతున్న చెత్త కుప్పలు ● విజృంభిస్తున్న దోమలు ● విషజ్వరాల బారిన స్థానికులు ● పట్టించుకోని అధికారులు

కవాడిగూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ అధికారుల ఉదాసీన వైఖరి, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కవాడిగూడ డివిజన్‌లో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. బస్తీలు, కాలనీలు, మురికివాడల చౌరస్తాలలో చెత్త పేరుకుపోవడంతో దోమలు వృద్ధిచెంది స్థానికులు విషజ్వరాల బారినపడి ఆస్పత్రుల పాలవుతున్నారు. చెత్త సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గాంధీనగర్ బ్రిడ్జి, ఎన్‌టీఆర్ స్టేడియం, ముగ్గుబస్తీ, సింగాడికుంట, లోయర్‌ట్యాంక్ బండ్, మునిసపల్ గ్యారేజ్, ఎక్కడ చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. చెత్త కుప్పలు పేరుకుపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, వైరల్ ఫీవర్ లాంటివి విజృంభిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బీమా మైదాన్ వాంబే క్వార్టర్స్‌లో ఇళ్ల మధ్యలో స్థానికులు చెత్తవేయడం, సిబ్బంది రోజుల తరబడి తొలగించకపోవడంతో చెత్త పేరుకుపోతోంది. దీంతో భీమామైదాన్‌లో దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతున్నాయి, ఇప్పటికైనా జీహెచ్‌హెంసీ అధికారులు, సిబ్బంది ఎప్పటిప్పుడు చేత్త తరలించడంతో పాటు, ఇళ్ల మధ్య చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.





కవాడిగూడ గాంధీనగర్ లింక్ బ్రిడ్జివద్ద, ఎన్‌టీఆర్ స్టేడియం సమీపంలో పేరుకుపోయిన చెత్త

పేరకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలి



కవాడిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాలు చౌరస్తాలు, బస్తీలలో పేరుకుపోతున్న చెత్తకుప్పలను ఎప్పటికప్పుడు తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. చెత్త పేరుకుపోవడంతో దోమలు. ఈగలు వ్యాప్తి చెంది విషజ్వరాలుసోకుతున్నాయి. ప్రజలు ఇళ్ల వద్దకు వచ్చే చెత్త రిక్షాలో చెత్త వేయాలి. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయొద్దు

- జి.రచనశ్రీ, కవాడిగూడ కార్పొరేటర్

చెత్తను రోడ్లపై వేయకుండా అవగాహన కల్పించాలి



ఇళ్లలో ఉన్న చెత్తను ఇంటి ముందుకు వచ్చే చెత్తా రిక్షాలోనే వేయాలి. రోడ్లపై చౌరస్తాలపై వేయవద్దని ఎప్పటికప్పుడు అధికారులు స్థానికులకు అవగాహన కల్పించాలి. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి రోడ్లపై చెత్తకుప్పలు పేరుకపోకుండా చర్యలు తీసుకోవాలి.

- ఎంసీ మహేందర్‌బాబు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు

ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చర్యలు

కవాడిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాలు, చౌరస్తాలలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. చెత్తను తొలగించడంతో పాటు స్థానికుల అవగాహన కల్పిస్తాం. ఇళ్ల ముందుకు వచ్చే రిక్షాలో కాకుండా రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ ప్రవీణ, 15 ఏఎంఓహెచ్ అధికారి, ముషీరాబాద్ సర్కిల్

అరుణోదయ నాగన్నకు 'సుద్దాల' అవార్డు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

రాంనగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సుద్దాల ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సుద్దాల హనుమంతు - జానకమ్మల జాతీయ పురస్కార ప్రదానోత్సవం ఈనెల 19న సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ సినీ గేయరచయిత సుద్దాల అశోక్‌తేజ తెలిపారు. అరుణోదయ నాగన్నకు 'సుద్దాల' అవార్డు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ భీమపాక నగేష్, ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, ప్రొఫెసర్ పిల్లల మర్రి రాములు తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, కార్యదర్శి సోమయ్య, ఉపాధ్యక్షురాలు కె.సుజావతి, జి.బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

18న కల్లుగీత కార్మిక సంఘం వార్షికోత్సవం

రాంనగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో పదేళ్ల ప్రయాణం - కల్లు గీత వృత్తిలో ఉపాధి అనే అంశంపై ఈనెల 18న సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం నేతలు పేర్కొన్నారు. సోమవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటనరసయ్య, ఎం.కృష్ణస్వామి, సుధాకర్, లింగంగౌడ్, యాదయ్య, ప్రభాకర్, ఆంజనేయులు, నరసింహ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ, వెంకటేశ్వర్లు

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో యువకుడు, కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమయ్యారు. ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు దర్యాప్తులో ఉన్నాయి.

ఇంట్లో నుంచి వెళ్లిన యువకుడు..



ప్రదీప్

అంబర్‌పేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌అంబర్‌పేట డీడీ కాలనీలో నివాసం ఉండే కృష్ణమోహన్‌రావు కుమారుడు ప్రదీప్ (34) ఐటీ చదివి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఆయన గత కొన్ని రోజులుగా మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నాడు. ఈ క్రమంలో ఈనెల 7న కుటుంబసభ్యులు ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఎక్కడ వెతికినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో సోదరుడు వినయ్‌ప్రతాప్ అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాచిగూడలో వ్యక్తి..

బర్కత్‌పుర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ పోలీస్‌స్టేషన్ అడ్మిన్ ఎస్‌ఐ కె.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం... చప్పల్‌బజార్‌లో నివాసం ఉంటున్న ఓంప్రకాష్ (57) ఇంటి వద్దే ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 10న రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చాడు. 11వ తేదీన ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓంప్రకాష్ తిరిగి ఇంటికి రాలేదు. ఎక్కడ వెతికినా అతని ఆచూకీ లభించలేదు. కుటుంబసభ్యులు సోమవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

ఆలయ హుండీ లెక్కింపులో భక్తులు పాల్గొనాలి

చిక్కడపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17న జరిగే ఆలయ హుండీ లెక్కింపులో భక్తులు పాల్గొనాలని ఆలయ ఈవో రామాంజనేయులు కోరారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్, ఆలయ వ్యవస్థాపక వంశీయుని సమక్షంలో లెక్కింపు జరుగుతుందని ఆయన తెలిపారు.

నేడు 'యువత సవాళ్లు' అనే అంశంపై సదస్సు

చిక్కడపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా అశోక్‌నగర్ చౌరస్తాలోని హిప్నోకమలాకర్ మైండ్ అండ్ పర్సనాలిటీకేర్ హాల్‌లో నవభారత్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో యువత సవాళ్ళు అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్ తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సదస్సులో యువత భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆమె సూచించారు.

అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సోషల్ మీడియా కన్వీనర్‌గా కృష్ణమోహన్



రామంతాపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రామంతాపూర్‌కు చెందిన బాపట్ల కృష్ణమోహన్ అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభాగాల సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి తెచ్చి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



స్కాలర్‌షిప్, మెరిట్ సర్టిఫికేట్లు, గోల్డ్‌మెడల్‌లు అందుకున్న విద్యార్థులతో కోనసీమ ద్రావిడసంఘం సభ్యులు

స్కాలర్‌షిప్, మెరిట్ సర్టిఫికేట్‌ల ప్రదానం

చిక్కడపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు చిక్కడపల్లిలోని శ్రీ కోనసీమ ద్రావిడ సంఘంలో సోమవారం స్కాలర్‌షిప్ మెరిట్ సర్టిఫికేట్‌లు, గోల్డ్‌మెడల్‌లు ప్రదానం చేశారు. సంఘం సభ్యులు వడ్లమాని బాలామణి, ఆదిభట్ల కామేశ్వరరావు, బండి శ్రీనివాస్, కందాల భాస్కర రామచంద్ర, మంతా నరసింహాశాస్త్రి, దక్షిణామూర్తి, అనంతలక్ష్మి, మేనేజర్ త్రిమూర్తి, డీఎల్‌వీ సత్యనారాయణ, కర్ర లక్ష్మీనారాయణ, పేరి భీమశంకరం తదితరులు పాల్గొన్నారు.